క్లుప్తంగా

చేనేత కుటుంబాల మద్దతు కూడగడతాం



నియామకపత్రం అందుకుంటున్న లింగమయ్య

హయత్‌నగర్: రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం ఉపాధ్యక్షుడిగా హయత్‌నగర్ వీరన్నగుట్ట కాలనీకి చెందిన కర్నాటి లింగమయ్య, జిల్లా కార్యదర్శిగా గంగుల వెంకటేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు రవికుమార్ చేతుల మీదుగా మంగళవారం నియామకపత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని, పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు చేనేత కుటుంబాల మద్దతు కూడగట్టేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి సత్యసాయి బాబా, సీనియర్ నాయకులు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమం

- జెడ్పీటీసీ దశరథ్‌నాయక్



దశరథ్‌నాయక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

కడ్తాల్: సీఎం కేసీఆర్ పాలనకు ఆకర్శితులై అన్నివర్గాల ప్రజలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గడ్డమీదితండాకు చెందిన రమేశ్, కల్యాన్, లక్ష్మన్, కుమార్, రాజు, మల్లేశ్, కల్యాణ్, సుకుమార్, రాజు, రఘు, శ్రీను బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. జెడ్పీటీసీ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌తోనే సమస్యాయం సాధ్యమన్నారు. వైస్‌ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ తులసీరాం, ఉప సర్పంచ్ రమణ, నాయకులు నర్సింహ, భిక్షపతి, పంతు, రమేశ్, రవి,రాజు, లక్ష్మన్, శ్రీను, రమేశ్, కల్యాన్ తదితరులు ఉన్నారు.

సీలింగ్ భూమిని కాపాడండి

- కలెక్టర్‌కు బీజేపీ నేత విష్ణుగౌడ్ వినతి

అబ్దుల్లాపూర్‌మెట్: మండల పరిధిలోని బాటసింగారం రెవెన్యూ సర్వే నంబర్ 376లోని సీలింగ్ భూమిని ఆక్రమించుకునేందుకు కొంతమంది యత్నిస్తున్నారని మండల బీజేపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ బండిగారి విష్ణుగౌడ్ మంగళవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సర్వేనెంబర్ 376లోని 300 ఎకరాల భూమి ఉండగా అందులో సుమారు 40 ఎకరాలు సీలింగ్ భూమి ఉన్నదని, దానిపై కొంతమంది ఆక్రమణదారుల కన్ను పడిందని, నకిలీ పత్రాలను సృష్టించి సీలింగ్ భూమిని ఆక్రమించుకుంటున్నారన్నారు. దీంట్లో భాగంగా గత కొన్ని రోజులుగా ఆ భూమిలో జేసీబీలతో గుట్టలను తొలుస్తూ చదును చేస్తున్నారని తెలిపారు. జాతీయ రహదారికి పక్కనే ఉన్న కోట్లాది రూపాయల విలువ చేసే భూమి ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పూర్తిస్థాయిలో సర్వేచేసి హద్దులు ఏర్పాటు నాటి రక్షణ చర్యలు చేపట్టాలంటూ కలెక్టర్‌ను కోరారు.

కల్వకుర్తి రాజకీయ ఐక్యవేదిక ఏర్పాటు



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లుగౌడ్

ఆమనగల్లు: హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌లో మంగళవారం కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు కలిసి కల్వకుర్తి రాజకీయ ఐక్య వేదికను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. కల్వకుర్తి అభివృద్ధి కోసం ఎమ్మెల్యేను కల్వకుర్తి రాజకీయ ఐక్యవైదిక తరఫున పోటీలో ఉంచాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సుద్దపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్లుగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారాయణ, సామాజిక వేత్త నర్సింహగౌడ్, నాయకులు తిరుపతయ్య, తిరుమలేశ్, పద్మనాభం, శ్రీనివాస్, విజయ్‌కుమార్‌గౌడ్, నర్సింహ, నరేందర్, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణయ్య, పెద్దయ్యయాదవ్, అంజయ్యగౌడ్, పర్వతాలు పాల్గొన్నారు.

నత్తనడకన పనులు

తుర్కయంజాల్: సాగర్ రహదారి నుంచి తుర్కయంజాల్ మీదుగా నాదర్‌గుల్ వరకు రూ.16 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయి. రోడ్డుపై రెడీమిక్స్ పోసి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్ ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు. దుమ్ము, ధూళితో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై కాంట్రాక్టర్‌ను వివరణ కోరగా వారం రోజుల్లో పనులను ప్రారంభిస్తానని పేర్కొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయండి

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- బూత్ కమిటీలకు దిశానిర్దేశం



మంచాల: ఎమ్మెల్యే మంచిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

మంచాల: గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం మంచాల మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ మండల స్థాయి బూత్ కమిటీల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా ప్రజాసేవే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం జరుగుతుందన్నారు. గతంలో రోడ్లు బాగాలేక, రవాణా సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులకు గురయ్యేవారని తెలిపారు. నేడు ప్రతి తండాకు తారు రోడ్డు, రవాణా సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగార్థులకు ఉచితంగా శిక్షణ తరగతులు నిర్వహించామని తెలిపారు. మా దగ్గర శిక్షణ పొందిన అభ్యర్థులు సుమారు 1200 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు(పోలీసు, ఇతర) సాధించారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి తీగల కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, ఎంపీపీ నర్మద, పీఏసీఎస్ చైర్మన్ పుల్లారెడ్డి, వైస్ చైర్మన్ యాదయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి బహదూర్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆరుట్ల, నోములకు చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేశారు.

బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం..

ఆమనగల్లు: బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీ లక్ష్మి గార్డెన్స్‌లో మంగళవారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్ అధ్యక్షతన మున్సిపాలిటీ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గుర్రంగుట్ట కాలనీకి చెందిన పలువురు బీజేపీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి భవిష్యత్‌లో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మన్ గిరియాదవ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్జున్‌రావ్, నాయకులు నిరంజన్‌గౌడ్, కేశవులు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

జైపాల్‌యాదవ్‌ను గెలిపించుకుందాం



ర్యాలీలో పాల్గొన్న ఉప్పల వెంకటేశ్, నాయకులు

- మిషన్ భగీరథ కార్పొరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్

తలకొండపల్లి: మరోమారు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు ఓటు వేసి అఖండమైన మెజార్టీతో గెలుపించాలని మిషన్ భగీరథ కార్పొరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ ప్రజలను కోరారు. మండల పరిధిలోని రాంపూర్‌లో మంగళవారం ఆయన ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలిచిందన్నారు. కేసీఆర్ గెలుస్తనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. గత మూడు పర్యాయాలు జైపాల్‌యాదవ్ ఎమ్మెల్యేగా గెలిచి కల్వకుర్తి నియోజకవర్గానికి అధిక నిధులు మంజూర్ చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. మరోసారి జైపాల్‌యాదవ్ గెలిస్తే మంత్రి అయ్యే అవకాశముందన్నారు. కార్ గుర్తకు ఓటువేసి ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్‌ను గెలుపించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నిర్మల, రైతుబంధు మండల కోఆర్డినేటర్ నర్సింహ, ఉపసర్పంచ్ మోహన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ రాఘవేందర్, కృష్ణ, శ్రీశైలంగౌడ్, మాజీ జెడ్పీటీసీ నర్సింహ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో అధికారంలోకి వస్తాం

- ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి



కడ్తాల్: ప్రచారంలో వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి

కడ్తాల్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని చల్లంపల్లి, వంపూగూడ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలపై మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వంశీచంద్‌రెడ్డితో పాటు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై.. గ్యారెంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సురేందర్‌రెడ్డి, నరేందర్, తిరుపతిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి అమర్‌నాథ్, గణేశ్‌గౌడ్, కిరణ్, శ్రీకాంత్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్ జిల్లా నాయకులు మోత్యానాయక్, మండల అధ్యక్షులు బీచ్యానాయక్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్ బాబా, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, సర్పంచ్‌లు శంకర్, రాము, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, నాయకులు పాల్గొన్నారు.

సోనియా రుణం తీర్చుకుందాం..

ఆమనగల్లు: ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేసిన సోనియాగాంధీ రుణం తీర్చుకుందామని కల్వకుర్తి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మాడ్గుల మండలం నాగిళ్లకి చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. అలాగే ఆమనగల్లు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు రమేశ్, జగన్ ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాయకులు కొండల్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బొజ్జ సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ కల్పనలో ప్రభుత్వం విఫలం..

తలకొండపల్లి: యువతకు ఉద్యోగాలు కల్పించడంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పేపర్ లీకులు, కోర్టు తీర్పులతో పరీక్షల రద్దు, వాయిదా వేయడంతో నిరుద్యోగ యువతకు తీరని నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దేవకీ గార్డెన్‌లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి, జడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీ సింగ్, పీసీసీ సభ్యులు శ్రీనివాసుగౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాంపూర్ బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిన్న హరి మోహన్‌రెడ్డి కసిరెడ్డి సమక్షంలో తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత తొమ్మిదిన్నరేళ్లలో నియోజకవర్గంలో ఏ అభివృద్ధి జరగలేదని వంశీచంద్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, సేవాదల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దశరథం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు విష్ణు, జిల్లా ఉపాధ్యక్షుడు భగ్‌వాన్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శులు అంజయ్య గుప్తా, రవీందర్‌యాదవ్, యూత్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, సోషల్ మీడియా అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి అజీం, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి, మండల ఎస్సీ సెల్ చైర్మన్ చెన్నకేశవులు, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు రమేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

యాచారం: వాహనాల తనిఖీల్లో హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులు మంగళవారం మధ్యాహ్నం రూ.3,95,500 నగదును పట్టుకున్నారు. సీఐ రామాంజనేయులు తెలిపిన వివరాలు.. కందుకూర్ మండలం ఆకులామైలారం గ్రామానికి చెందిన శేఖర్ మంగళవారం మధ్యాహ్నం నక్కర్తమేడిపల్లి గ్రామం నుంచి స్వగ్రామం ఆకులామైలారానికి వెళ్తున్నాడు. కుర్మిద్ద చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తున్నారు. శేఖర్ తన కారులో ఎన్నికల నింబంధనలకు విరుద్ధంగా రూ.3,95,500 నగదును తీసుకెళ్తుండటం గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. శేఖర్ నక్కర్తమేడిపల్లి గ్రామంలోని వైన్స్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు తెలిసింది.

రూ.5లక్షలు స్వాధీనం..

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో మంగళవారం చేగూరి మహేశ్ అనే యువకుడి వద్ద ఆమనగల్లు పోలీసులు రూ.5 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఆమనగల్లు పట్టణంలోని బస్టాండ్ వద్ద ఎస్ఐ బాల్‌రామ్, కానిస్టేబుల్ శివకుమార్, శివశంకర్ కడ్తాల మండలం రావిచేడు గ్రామానికి చెందిన మహేశ్‌ను పట్టుకుని తనిఖీ చేయగా రూ.5 లక్షలు లభించాయి. నగదుకు ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో డబ్బును స్వాధీనం చేసుకుని ఉన్నతాధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఇబ్రహీంపట్నం పీఎస్ పరిధిలో..

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో తనిఖీల్లో భాగంగా మంగళవారం వాహనాల్లో తరలిస్తున్న రూ.2.78 లక్షల నగదును సీఐ గోవింద్ రెడ్డి, ఎస్ఐ మైబెల్లి ఆధ్వర్యంలో పట్టుకున్నారు. ఉప్పరిగూడ క్రాస్ రోడ్డు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా మూడు కార్లలో తరలిస్తున్న రూ.2,78,000ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఒక కార్లో రూ.80వేలు, మరోకారులో రూ.98 వేలు, మరో కారులో లక్ష రూపాయలను పట్టుకున్నట్లు తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఈ నగదును అప్పగించినట్లు తెలిపారు.

ఇంజనీరింగ్‌తో మెండుగా ఉద్యోగాలు



సమావేశంలో మాట్లాడుతున్న పాండురంగారెడ్డి

- శ్రీదత్త విద్యాసంస్థల చైర్మన్ పాండురంగారెడ్డి

ఇబ్రహీంపట్నం: ఇంజనీరింగ్ విద్యతో ఉద్యోగ అకాశాలు మెండుగా ఉంటాయని.. వాటిని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని శ్రీ దత్త విద్యాసంస్థల చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. శేరిగూడలోని శ్రీ దత్త ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం బహుళ జాతి సంస్థల ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రముఖ సంస్థలు విద్యార్థుల వద్దకే వచ్చి ఉద్యోగాలు కల్పించడం గొప్ప అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంతో కష్టపడి చదివిన చదువుకు ఉద్యోగాలు లభించినప్పుడే విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మరింత గౌరవం పెరుగుతుందన్నారు. చదువు పూర్తికాగానే విద్యార్థులు ఉద్యోగాల కోసం కంపెనీల చుట్టు తిరగకుండా తమ విద్యాసంస్థల్లోనే జాబ్ మేళాలను నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆ విద్యాసంస్థల వైస్ చైర్మన్ విభవ్‌రెడ్డి, అకాడమిక్స్ డీన్ డా.అచ్యుత్‌రావు, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, టీపీఓ అశోక్ కుమార్, సెంథిల్ కుమార్, ఏఓ నాగరాజు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉత్సవాలు



ఆమనగల్లు: అమ్మవారి పూజలో భక్తులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారు గాయత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ అధ్యక్షులు వీరబొమ్మ రామ్మోహన్, కోశాధికారి శ్రీనివాస్, సభ్యులు లక్ష్మయ్య, చంద్రశేఖర్, రాము, విష్ణు, లింగయ్య, నర్సింహ, విజయ్, శ్రీను, ఆనంద్ పాల్గొన్నారు.

సామూహిక లలితా పారాయణం..

యాచారం: దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా మంగళవారం నందివనపర్తి గ్రామంలోని జ్ఞాన సరస్వతీ దేవి అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. 316 మంది మాతృమూర్తులతో పాటు ప్రముఖ సామాజిక ఆధ్యాత్మికవేత్త శ్రీమతి భారతీయం సత్యవాణి గారు అమ్మవారి పూజలో పాల్గొన్నారు. సామూహిక లలితా సహస్రనామ పారాయణం, అన్నపూజ మహోత్సవం జరిగింది. వాగ్దేవి సంగీత బృందం భాగ్యనగర్ వారిచే భజన కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ఫౌండర్ సదా వెంకట్‌రెడ్డి, ఆలయ పూజారి రాఘవేంద్రశర్మ పాల్గొన్నారు.

గాయత్రీదేవి అలంకరణలో..

ఇబ్రహీంపట్నం: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఇబ్రహీంపట్నంలోని ఈశ్వరాంజనేయ ఆలయంలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు శ్రీ గాయత్రీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు.

మైసిగండిలో..

కడ్తాల్: కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలోని మైసమ్మ దేవత, శివరామాలయాల్లో కొలువైయున్న శ్రీ మాత అన్నపూర్ణేశ్వరి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మంగళవారం శ్రీ మాత అన్నపూర్ణేశ్వరి దేవి అమ్మవారు గాయత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈఓ స్నేహలత, ఆలయ ఫౌండర్ ట్రస్టీ శిరోలి, నిర్వాహకులు భాస్కర్‌నాయక్, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

కల్వకుర్తిలో కాషాయ జెండా ఎగురవేస్తాం



బద్నాపూర్‌లో ఆచారికి స్వాగతం పలుకుతున్న మహిళలు

తలకొండపల్లి: రాష్ట్రంలో అవినీతి పాలనకు చరమగీతం పాడుతామని బీజేపీ సీనియర్ నేత తల్లోజు ఆచారి అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం గడప గడపకు బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ మండలాధ్యక్షుడు తిర్మణి రవిగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆచారి హాజరై మాట్లాడారు. పీఎం నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. గత 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉండి ప్రజలకు సేవ చేస్తున్నానని పేర్కొన్నారు. అనేక మార్లు ఓడిపోయిన కూడా ఏలాంటి అసంతృప్తికి లోను కాకుండా అనునిత్యం ప్రజల్లోనే ఉండి ప్రజాసేవ చేస్తున్నానని చెప్పారు. కల్వకుర్తిలో కాషాయజెండాను ఎగురవేయడం తథ్యమన్నారు. కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు రవిగౌడ్, పాండు, కుమార్, అనిల్, శాంతకుమార్, యాదయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'అమలుకాని హామీలిస్తున్నారు'

యాచారం: అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమంగా గెలుపొందడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు పోటీ పడుతున్నాయని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర సహాయ కార్యదర్శి కొంతం మాధవరెడ్డి పేర్కొన్నారు. యాచారం మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంపిణీ చేసేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీలు పోటీపడుతున్నాయన్నారు. ప్రజలకు సేవ చేయడం కోసం తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తరఫున ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటున్నట్లు తెలిపారు. ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. నాయకులు శేఖర్, ఈశ్వరయ్య, వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి

- ముద్విన్ రహదారిపై గ్రామస్తుల ధర్నా



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

కడ్తాల్: మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో సర్వాయి పాపన్నగౌడ్, విప్లవ వీరుడు అల్లూరి సీతరామరాజు విగ్రహ నిర్మాణానికి ఏర్పాటు చేసిన దిమ్మెలను కూల్చిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ముద్విన్ గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామంలోని ప్రధాన రహదారిపై గీత కార్మికసంఘం నాయకులు, అల్లూరి సీతరామరాజు యువజన సంఘం సభ్యులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య, గీత కార్మిక సంఘం అధ్యక్షుడు నర్సింహ, అల్లూరి సీతరామరాజు యువజన సంఘం అధ్యక్షుడు అంజి మాట్లాడుతూ.. కూల్చిన దిమ్మెలను వెంటనే నిర్మించడంతో పాటు నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా విషయం తెలుసుకున్న సర్పంచ్ యాదయ్య, కార్యదర్శి జగదీశ్ ధర్నా చేస్తున్న ప్రదేశానికి చేరుకుని వారితో మాట్లాడి హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య, శ్రీను, రాజు, నర్సింహ, గోపాల్, రాంచంద్రయ్య, వెంకటయ్య, వెంకటేశ్, మధు, రాములు, నరేశ్ తదితరులు ఉన్నారు.

అందరి కృషితోనే ఆదాయాభివృద్ధి



ఆర్టీసీ కార్మికులతో మాట్లాడుతున్న డీఎం అశోక్‌రాజు

ఇబ్రహీంపట్నం: ఆర్టీసీ ఆదాయం పెంచేందుకు సిబ్బంది కృషి ఎంతో ముఖ్యమని ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ అశోక్‌రాజు అన్నారు. 100 రోజుల ఆర్టీసీ గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్‌లో భాగంగా మంగళవారం ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో కార్మికులు, సిబ్బందితో గేట్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగులందరూ 'అభి నహీ తో కభీ నహీ బస్ భరో' అనే నినాదంతో మన డిపోకు అధిక ఈపీకే తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ చేపట్టుతున్న వినూత్న కార్యక్రమాలను ప్రయాణికుల్లోకి తీసుకెళ్లి ఆదాయం పెరిగేలా కృషిచేయాలన్నారు. ఈనెల 15 నుంచి జనవరి 22 వరకు 100 రోజుల పాటు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు సర్వీసులు నడుపుతుందన్నారు.

దసరాకు బంపర్ ఆఫర్...

దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం నుంచి ఈనెల 30వ తేదీ వరకు ఆర్టీసీ బంపర్ ఆఫర్ ప్రకటించిందని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు రీజియన్‌కు ఐదుగురు చొప్పున మహిళలను, పురుషులను ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.9,900 నగదు బహుమతిని ఇవ్వనున్నట్లు తెలిపారు. బస్సుల్లో ప్రయాణించిన టికెట్‌పై ప్రయాణికుని పేరు, ఫోన్ నంబర్ రాసి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్‌లో వేయాలన్నారు. పురుషులకు, స్త్రీలకు వేర్వేరుగా బాక్స్‌లుంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తెలంగాణలో బీజేపీదే అధికారం



ఈటల సమక్షంలో బీజేపీలో చేరిన నాయకులు

- బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్

యాచారం: తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజలు నమ్మడం లేదని బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. యాచారం మండల పరిధిలోని తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు 30 మంది బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఈటల ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ... రాష్ట్రంలో బీజేపీకి సైలెంట్ ఓటు బ్యాంకు పెరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ ఓట్లు, సీట్ల కోసమే సాధ్యం కాని హామీలిస్తూ ప్రజలను మోసం చేయాలని చూస్తారని మండిపడ్డారు. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం పోరాటాలు చేస్తున్నా పట్టింపులేదని అన్నారు. ఓటు అనే ఆయుధంతో బీఆర్ఎస్‌కు తగిని గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా, రాష్ట్ర సీనియర్ నాయకుడు ప్రతాప్, బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, నాయకులు కృష్ణ, రాజు, హరికిషన్, నితిన్‌గౌడ్, జగదీశ్వర్, కుమార్ యాదవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.